ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.12.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ అంశంపై ప్రతిష్టంభన కొనసాగడంతో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుంచి రెండు రోజుల పాటు కేరళలో పర్యటిస్తారు.

3. పీఎం-కిసాన్ పథకం ద్వారా కేంద్రం ఇప్పటి వరకు 4 లక్షల కోట్ల రూపాయలకు పైగా నిధులను రైతులకు పంపిణీ చేసినట్లు ఈరోజు లోక్‌సభలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

4. సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి రాజకీయ నాయకుడికి ప్రేరణ అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

**EVE-LS&ADJOURN**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ అంశంపై ప్రతిష్టంభన కొనసాగడంతో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. మధ్యాహ్నం 2 గంటలకు రెండవ వాయిదా అనంతరం సభ సమావేశమైనప్పుడు, ప్రతిపక్ష సభ్యులు SIRకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన తెలుపుతున్న సభ్యులను సభ సజావుగా సాగనివ్వాలని ప్రిసైడింగ్ అధికారి పదేపదే విజ్ఞప్తి చేసినా, ప్రతిపక్షం తమ నిరసనను కొనసాగించింది. దీంతో సభ రేపటికి వాయిదా పడింది. అంతకుముందు, మొదటి వాయిదా అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు

ప్రతిపక్ష ఎంపీలను సభాకార్యకలాపాలకు ఆటంకం కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు. సభలో ఏ సమస్యపై నైనా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దృష్టి పెట్టాల్సిన ఇతర సమస్యలు ఉండగా ప్రతిపక్షం ఒకే అంశంపై పట్టుబడుతోందని మంత్రి అన్నారు.

**NSD**

**LS – QUESTIONS**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025-26లో రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం 68 వేల 393 కోట్ల రూపాయలకు పైగా నిధులను విడుదల చేసిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. ఈ మొత్తం నిధులలో 57 వేల 853 కోట్ల రూపాయలను వేతనాల కోసం, 10 వేల 540 కోట్ల రూపాయలను పరిపాలన ఖర్చుల కోసం కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ పథకం కింద వేతన చెల్లింపులను ప్రభుత్వం 'డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్' (DBT) విధానం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుందని మంత్రి వెల్లడించారు.

NSD

**LS- PM KISAN**

పీఎం-కిసాన్ పథకం ప్రారంభమైనప్పటి నుండి , ఇప్పటి వరకు 21 విడతలుగా 4 లక్షల కోట్ల రూపాయలకు పైగా నిధులను కేంద్రం పంపిణీ చేసిందనీ, సాగు చేయదగిన భూమిని కలిగి ఉన్న రైతులకు ఆర్థిక అవసరాలను తీర్చడానికి అండగా నిలవడానికి ఈ పథకం 2019లో ప్రారంభించామని, ఏడాదికి 6 వేల రూపాయల చొప్పున రైతులకు కేంద్రం నగదు బదిలీ చేస్తోందని ఈరోజు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా , దేశ వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ ఈ పథకం ప్రయోజనాలు చేరేలా ఈ రైతు కేంద్రీకృత డిజిటల్ మౌలిక సదుపాయం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో , దేశ వ్యాప్తంగా 9 కోట్ల మందికి పైగా రైతులకు నిధులు విడుదల చేశామని మంత్రి చెప్పారు.

**NSD**

**RS - MANIPUR BILL**

రాజ్యసభ మణిపూర్ వస్తు, సేవల పన్ను రెండవ సవరణ బిల్లు, 2025ను పరిశీలన, ఆమోదం అనంతరం తిరిగి పంపడం కోసం స్వీకరించింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈరోజు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు మణిపూర్ వస్తు , సేవల పన్ను చట్టం , 2017ను సవరించడానికి ఉద్దేశించబడింది. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ రేట్లను 5 శాతం, 18 శాతం అనే రెండు ప్రధాన శ్లాబ్‌లలోకి ఏకీకృతం చేసే ప్రణాళికతో సహా , జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న తదుపరి నిర్ణయాలను అమలు చేయడం కూడా ఈ బిల్లు లక్ష్యం. మణిపూర్ వస్తు , సేవల పన్ను (రెండవ సవరణ) బిల్లు, 2025ను లోక్‌సభ ఇప్పటికే ఆమోదించింది.

NSD

**PREZ – KERALA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుంచి రోజుల పాటు కేరళలో పర్యటిస్తారు. తిరువనంతపురంలో రేపు జరిగే నౌకాదళ దినోత్సవం 2025 వేడుకల్లో రాష్ట్రపతి పాల్గొంటారు. నౌకాదళ విన్యాసాలను ద్రౌపది ముర్ము తిలకిస్తారు.

NSD

**GUJ-RAJNATH SINGH**

సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి రాజకీయ నాయకుడికి ప్రేరణ అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వడోదరలోని సాద్లీ గ్రామంలో జరిగిన సర్దార్ గాథ కార్యక్రమంలో మంత్రి ప్రసంగిస్తూ... రాజకీయ నాయకత్వం ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతున్న సమయంలో, ప్రస్తుత ప్రభుత్వం ఆ సవాలును స్వీకరించి, సర్దార్ పటేల్ విలువలను అనుసరించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందగలిగిందని అన్నారు. ఐక్య భారతదేశ నిర్మాతగా , సంస్థానాలను ఏకీకృతం చేసే క్లిష్టమైన పనిని సాధించినందుకు రక్షణ మంత్రి సర్దార్ పటేల్‌ను కొనియాడారు. నరేంద్రమోదీ ఆయన 150వ జయంతిని జరుపుకోవడం ద్వారా సర్దార్ ఆలోచనల వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఆయన నాయకత్వంలోనే సర్దార్ పటేల్ విలువలు , ప్రేరణ భారతదేశాన్ని ఏకతాటిపై ఉంచుతూనే వికసిత్ భారత్ కలను

నెరవేర్చడానికి సహాయపడతాయని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్

**NSD**

**RIJIJU - BRIEFING**

వందేమాతరం జాతీయ గీతం 150వ జయంతి సందర్భంగా లోక్‌సభలో ఈనెల 8వ తేదీన, 9న ఎన్నికల సంస్కరణలపై ప్రత్యేక చర్చను చేపట్టనుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు తెలిపారు. పార్లమెంట్ భవన ప్రాంగణం వద్ద మీడియాతో మాట్లాడుతూ ... లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన ఈరోజు జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. ఈ రెండు చర్చలు ముగిసిన అనంతరం, రాజ్యసభలో కూడా చర్చ చేపట్టాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుందని ఆయన అన్నారు.

బైట్ ... కిరణ్ రిజీజు

NSD

**BJP-SANCHAR SAATHI**

సంచార్ సాథీ అప్లికేషన్‌పై వస్తున్న నిఘా ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని బిజేపీ పేర్కొంది. ఈ అప్లికేషన్ వినియోగదారుల సందేశాలను చదవలేదని, కాల్స్ వినలేదని, వ్యక్తిగత డేటాకు భంగం కలిగించదని స్పష్టం చేసింది. న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర మాట్లాడుతూ... మోసాలు, సైబర్ నేరాలు, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల నుండి వినియోగదారులను రక్షించడానికి ఈ అప్లికేషన్ ఉద్దేశించిందని తెలిపారు. పోగొట్టుకున్న, దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుందని , తద్వారా సెకండ్ హ్యాండ్ మొబైల్ పరికరాలు , సిమ్ కార్డుల దుర్వినియోగాన్ని అరికడుతుందని చెప్పారు. సంచార్ సాథీ అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవడం, ఉపయోగించడం అనేది పూర్తిగా వినియోగదారుని ఇష్టమని పేర్కొన్నారు.

బైట్ ... సంబిత్ పాత్రా

NSD

**UIIDAI - AADHAR TRANCACTIONS**

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ( UIDAI) నవంబర్‌లో 231 కోట్ల ఆధార్ ధృవీకరణ లావాదేవీలను నమోదు చేసింది. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 8.47 శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఇది ఆధార్ వినియోగం పెరుగుదలను , దేశంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిని సూచిస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆధార్ ఫేస్ అథెంటికేషన్ ఏర్పాటు వల్ల నవంబర్‌లో పెన్షనర్లు అందజేసిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లలో దాదాపు 60 శాతం మంది దీనిని ఉపయోగించారని పేర్కొంది. గత నెలలో ఈ-కేవైసీ లావాదేవీలు గణనీయంగా పెరిగి, 47 కోట్లకు పైగా లావాదేవీలు నమోదయ్యాయని కూడా ఈ నివేదిక తెలిపింది.

NSD

**IMD WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, పంజాబ్‌లలో ఈరోజు చలి గాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలియచేసింది. ఆంధ్రప్రదేశ్ , కేరళ, మాహె, తమిళనాడు-పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఉరుములు మెరుపులతో, ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనీ తెలిపింది. హిమాచల్ ప్రదేశ్ , నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఒడిశా ప్రాంతాలలో దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నైరుతి, పశ్చిమ, మధ్య బంగాళాఖాతం, తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ తీర ఆంధ్రప్రదేశ్, ఉత్తర శ్రీలంక తీరాలలో రేపటి ఉదయం వరకు చేపల వేట ను పూర్తిగా నిలిపివేయాలని వాతావరణ శాఖ ఆదేశించింది.

**NSD**

## EVE-LS-ADJOURN

As the deadlock continued over the issue of Special Intensive Revision (SIR), the Lok Sabha was adjourned for the day. The House witnessed two adjournments before being finally adjourned for the day, following the opposition's demand for discussion over the SIR issue.

When the Lok Sabha met after the second adjournment at 2 PM, the opposition members again trooped into the well, raising slogans against the

SIR. The Presiding Officer tried to run the House but in vain. He urged the protesting members to allow the House to function. Despite the repeated appeal, the opposition continued with their protest. This led to adjournment of the House for the day.

In the Rajya Sabha, when the House assembled after the first adjournment at 2 PM, Parliamentary Affairs Minister Kiren Rijiju reiterated that the government is ready for discussion related to further electoral reforms which the opposition parties are demanding. Leader of Opposition in the House, Mallikarjun Kharge said, discussion on SIR issue may be taken on a priority basis under the rule 267. Echoing the same view, Tiruchi Siva of DMK said, the discussion must be held on SIR issue as it is a very serious issue. The opposition MPs from Congress, TMC, DMK and others started sloganeering over the SIR issue and staged a walkout.

Later, the Rajya Sabha has taken up the Manipur Goods and Services Tax (Second Amendment) Bill, 2025 for consideration and return. Minister of State for Finance Pankaj Chaudhary moved the Bill in the House.

**LS - PM KISAN**

Centre has disbursed over four lakh crore rupees through 21 instalments under the PM-KISAN scheme since its inception. It is a central sector scheme, which was launched in 2019 to supplement the financial needs of farmers with cultivable land-holding. Under the scheme, a financial benefit of six thousand rupees per year is transferred in three equal instalments. Union Agriculture Minister Shivraj Singh Chouhan informed this in a written reply to a question in Lok Sabha today. He said, it is a farmer-centric digital infrastructure, which has ensured the benefits of the scheme reach all the farmers across the country without involvement of any intermediaries. He said, recently, the 21st instalment of PM-KISAN was released in November this year to over nine crore farmers across the country.

**BJP-SANCHAR SAATHI**

Bharatiya Janata Party, BJP today said that the allegations of snooping being raised against Sanchar Saathi is misleading and stressed that the application cannot read user’s messages, listen to calls and does not breach personal data. Addressing a press conference in New Delhi, BJP Spokesperson Sambit Patra stated that the application is meant to safeguard and protect users against frauds, cybercrime and other such illegal activity. It will also help to retrieve lost or stolen mobile phones and thus prevent the

misuse of second-hand mobile devices and SIM cards. The Spokesperson also clarified that the application does not indulge in passive monitoring, data extraction and hidden activity. He also highlighted that the installation and use of the Sanchar Saathi application is the user's discretion. The application will also provide verified helpline numbers of banks and other essential services. Targeting all Opposition parties, he alleged that this is an attempt to spread misinformation. **(BYTE-SAMBIT PATRA**

**SANJIO EPP 02.12.25**
**RIJIJU-BRIEFING**

The Lok Sabha will hold a special discussion on 150th Anniversary of National Song Vande Mataram on 8th of this month. The Lower House will debate on Election Reforms on 9th December. Briefing media at the Parliament House today, Union Minister for Parliamentary Affairs Kiren Rijiju said, it was decided during the all party meeting Chaired by Lok Sabha Speaker Om Birla today. He said, after both the discussions are over, Government will propose to take up the discussion also in the Rajya Sabha.

The Minister said, Election Commission reform is a larger issue which is conducted by the Government and discussed in the Parliament. He said, for bigger reforms in the Election Commission and Election process, Parliament takes up all the matters. Mr Rijiju said, SIR is an administrative matter which was decided by the Election Commission of India. He said, since the matter has been settled by coming into an agreement for discussion and the time and the date have been finalised, Government is looking forward to a very constructive and engaging discussion.

**BYTE : KIREN RIJIJU**

**<><>ANUPAM/AKSHIT/1747**
**LS - QUESTIONS**

Union Agriculture Minister Shivraj Singh Chohan has said that under Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme (MGNREGS) the government has released 68,393.67 crore rupees to the states and Union Territories in the current financial year 2025-26.

In a written reply in the Lok Sabha, the Minister said out of this total amount 57,853.62 crore rupees has been allocated for wage component and an amount of 10,540.05 crore rupees for Material and administration. He said under the scheme, the wage payments are directly credited by the Government to the accounts of the beneficiaries through Direct Benefit

Transfer protocol.

**RS-MANIPUR BILL**

The Rajya Sabha has taken up the Manipur Goods and Services Tax (Second Amendment) Bill, 2025 for consideration and return. Minister of State for Finance Pankaj Chaudhary moved the Bill in the House today. The bill seeks to amend the Manipur Goods and Services Tax Act, 2017. The Bill also aimed to implement further decisions of the GST Council, including a plan to consolidate existing GST rates into two main slabs of 5 per cent and 18 per cent. The 56th GST Council, comprising the Centre and states, had decided to rationalise GST rates on about 375 items by merging the 5, 12, 18 and 28 per cent slabs into 2 slabs of 5 and 18 per cent. The Lok Sabha has already passed Manipur Goods and Services Tax (Second Amendment) Bill, 202

**GUJ- RAJNATH SINGH**

Union Defence Minister Rajnath Singh today affirmed that Sardar Vallabhbhai Patel is an inspiration for every political leader. Addressing a Sardar Gatha programme at Sadli village in Vadodara, the Minister said that when political leadership was losing credibility among people; the current government accepted the challenge and successfully regained the people's faith by following Sardar Patel’s values. The Defence Minister credited Sardar Patel as the architect of united India and for achieving the uphill task of integrating the Princely states. He asserted that while some parties attempted to diminish Sardar Patel's contribution to history, Prime Minister Narendra Modi decided to take forward Sardar's legacy of thought to the next generations by celebrating his 150th birth anniversary.

**(BYTE- RAJNATH SINGH)**

**SANJIO EP-1 02.12.2025**

**PREZ - KERALA**

President Droupadi Murmu will be on a two day visit to Thiruvananthapuram from tomorrow. During her visit the President will attend the Navy Day-2025 celebrations and witness the operational demonstration by the Indian Navy tomorrow.

**<><>ROHAN/SAMARTH/1749 HRS**

**SANJIO EP-1 02.12.2025**

**UIDAI - AADHAR TRANSACTIONS**

The Unique Identification Authority of India (UIDAI) recorded two hundred 31 crore Aadhaar authentication transactions in November, marking an 8.47 percent increase during the same period last year. The Ministry of

Electronics and IT highlighted that this is indicative of the growing usage of Aadhaar, as well as the growth of the digital economy in the country. The Ministry added that the Aadhaar Face Authentication solutions are also witnessing consistent traction, highlighting that nearly 60 percent of the digital life certificates generated by pensioners during November used Aadhaar face authentication. It also noted that e-KYC transactions during November registered a significant jump, with over forty-seven crore such transactions recorded during the month.

UIDAI said that the growing usage shows how Aadhaar has been playing the role of a facilitator for effective welfare delivery and voluntarily availing services offered by service providers.

**<><>SAMARTH/ROHAN/SAKLEN/1749 HRS**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold wave conditions over Delhi, Haryana, Chandigarh, Madhya Maharashtra, Marathwada and Punjab today. Places over Andhra Pradesh, Kerala, Mahe, Tamil Nadu Puducherry, and Karaikal are expected to receive moderate to heavy rainfall and thunderstorms during the day. According to the met department, dense fog conditions are likely to prevail over Himachal Pradesh, Nagaland, Manipur, Mizoram, Tripura and Odisha today. IMD has directed a total suspension of fishing operations over southwest and adjoining west central Bay of Bengal and along and off Tamil Nadu, Puducherry, south coastal Andhra Pradesh and north Sri Lanka coasts till tomorrow morning.